# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మెదక్

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023

MEDAK

పేజీలు : 12
PAGES


- అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురం
- బతుకమ్మలను పేర్చి ఆడిపాడిన ఆడబిడ్డలు
- పల్లెలు,పట్టణాల్లో సందడి వాతావరణం
- ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసిన వేడుకలు
- భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- విద్యుత్ కాంతులతో జిగేలుమన్న చెరువు గట్లు
- పల్లెల్లో మార్మోగిన రామక్క పాట



మెదక్‌లో కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మను పేర్చుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# పూల సింగిడి

**తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు** ప్రతీక బతుకమ్మ పండుగ. ఎంగిలిపూలతో ప్రారంభమైన బతుకమ్మ పండుగ ఆదివారం తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగిసింది. చిన్నాపెద్దా అనే తేడాలేకుండా జిల్లావ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. చెరువు గట్ల వద్ద ప్రభుత్వం లైటింగ్స్ ఏర్పాటు చేసింది. బతుకమ్మలు నిమజ్జనం చేసే చెరువులకు ప్రత్యేకంగా బతుకమ్మ మెట్లను రంగులతో అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పేర్చిన బతుకమ్మలను గ్రామ, పట్టణ చావిడిలు చెరువు గట్ల వద్ద సాయంత్రం ఉంచి మహిళలు బతుకమ్మ ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో...అంటూ తీరొక్క పాటలు పాడారు. ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

- సిద్దిపేట,అక్టోబర్ 22
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/మెదక్



మెదక్ రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



అందోల్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న అక్సాన్‌పల్లి యువకులు

## బీఆర్ఎస్ వెంటే మేమంతా..

- ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన యువకులు
- అందోల్ మెజార్టీ గత రికార్డులను తిరగరాయాలి..
- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే క్రాంతికిరణ్ పిలుపు
- దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు
- ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నిపుణ IVలో..

# విజయీభవ

## నేడు విజయదశమి

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయ దశమి. సోమవారం జిల్లావ్యాప్తంగా దసరా వేడుకలు నిర్వహించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఆలయాలతో పాటు జమ్మి చెట్టు వద్ద శమీ పూజలు నిర్వహించనున్నారు. పరిశ్రమలు, దుకాణాలతో పాటు వాహనదారులు ఆయుధ పూజలు చేయనున్నారు. ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లిన వాళ్లు కుటుంబసభ్యులతో తిరిగి రావడంతో గ్రామాలు, పట్టణాలు కళకళలాడుతున్నాయి. ఆదివారం దుస్తులు, గృహోపకరణాలు, పండుగ సామగ్రి, పటాకుల కొనుగోళ్లతో మార్కెట్లు సందడిగా మారాయి.

- మెదక్, అక్టోబర్ 22



- జిల్లావ్యాప్తంగా శమీ పూజకు ఏర్పాట్లు
- సొంతూళ్లకు చేరుకున్న జనంతో పల్లెల్లో సందడి
- పాలపిట్ట దర్శనం.. శుభాలకు చిహ్నం
- కొనుగోళ్లతో మార్కెట్లు కిటకిట

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- మహిళలు, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం
- న్యాల్‌కల్ మండల ఎన్నికల ప్రచారంలో
- ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

2



చీకుర్తిలో ఎమ్మెల్యే మాణిక్‌రావుకు బొట్టు పెట్టి స్వాగతిస్తున్న గ్రామ మహిళలు



మంబోజిపల్లి కొయ్యగుట్ట మల్లన్న ఆలయంలో జమ్మివృక్షం వద్ద ఏర్పాట్లు చేస్తున్న పూజారులు